## క్లుప్తంగా

### ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

**వడమాలపేట:** ఓటీఆర్ కండ్రిగ ఎస్టీకాలనీ చెందిన సుబ్రమణ్యం కుటుంబానికి రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సుబ్రమణ్యం గత నెల 27వ తేదీన చేపలు వేటకు వెళ్లి, ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా తన ట్రస్టు తరపున నిధులు వితరణ చేశారు. ఆ నగదును మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి మంగళవారం సుబ్రమణ్యం కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీవిద్య, నాయకులు రమేష్‌రాజు, రవిరెడ్డి, మునిబాబు, నందయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీజీకండ్రిగ మహిళా సంఘానికి జిల్లాస్థాయి గుర్తింపు



పురస్కారం అందుకుంటున్న సంఘం సభ్యురాలు

**నింద్ర:** మండలంలోని బీజీ కండ్రిగ గ్రామానికి చెందిన గ్రామ సమాఖ్య హన్సీ స్వయం సహాయక సంఘానికి జిల్లాస్థాయిలో గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్ హరినారాయణ చేతుల మీదుగా మంగళవారం పురస్కారం అందుకున్నారు.

### ఘనంగా పౌర్ణమి పూజలు



గరుడవాహనంపై లక్ష్మీనారాయణుడు

**గంగాధరనెల్లూరు:** వేపంజేరిలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా విశేషపూజలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్యకైంకర్యాలు చేశారు. మూలవర్లను అభిషేకించి, వివిధ రకాల పూలు, ఆభరణాలతో చూడముచ్చటగా అలంకరించారు. భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం శ్రీవారి ఉత్సవమూర్తిని గరుడవాహనంపై కొలువుదీర్చి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేళతాళాల నడుమ గోవిందనామస్మరణ చేస్తూ ఊరేగించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అనేక సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు.

### ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడిగా రామ్‌రాజ్



**గంగాధరనెల్లూరు:** సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడిగా రామ్‌రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు బండి పట్టాభిరెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రామ్‌రాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని పేదలకు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### సూర్య,చంద్రప్రభలపై వెంకన్న విహారం

**వెదురుకుప్పం:** మండలంలోని చిన్నకొమర గుంటలో ఉన్న పద్మావతి ఆండాల్ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారు సూర్య, చంద్రప్రభ వాహనాలపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. అంతకు ముందు ఆలయంలో స్వామివారికి అభిషేకాలు చేశారు. తరువాత స్వామివారికి విశేష పూజలు చేశారు. భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల నడుమ ఊరేగించారు.

### అమృత్ సరోవర్ చెరువు పరిశీలన

**నగరి :** మండలంలోని ముడిపల్లెలో అమృత్ సరోవర్ పథకంలో ఆధునీకరించిన ముడిపల్లె చెరువును ఉపాధిహామీ ఏపీడీ శోభన్ బాబు మంగళవారం పరిశీలించారు. చెరువులో చేపట్టిన పూడికతీత, కట్ట పటిష్టతను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అమృత్ సరోవర్ పథకంలో చెరువులను పటిష్టపరుస్తున్నామన్నారు. రూ.7 లక్షల వ్యయంతో చెరువులో పూడిక, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయడం, పూడిత తీత మట్టిని చెరువు కట్టపై వేసి పటిష్ట పరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, ఏపీఓ కవిత, జేఈ బి.కిషోర్‌కుమార్, సర్పంచ్ ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్ జానకిరామన్ తదితరులు పాల్గొన్నారు.

# మెజారిటీ కోసం పోటీ పడండి



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

**శ్రీరంగరాజపురం :** ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి గెలుపు తథ్యమని, అత్యధిక మెజారిటీ కోసం పోటీ పడాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మండలంలోని చిల్లమాకులపల్లె, ఆరిమాకులపల్లె, 49 కొత్తపల్లిమిట్ట జెడ్పీ ఉన్నత పాఠశాల, సచివాలయంలో ఎన్నికల ప్రచారం చేశారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను గమనించాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో నాడు–నేడు, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీ విద్యాదీవెన తదితర పథకాల ద్వారా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి, నూతన విద్యావిధానానికి నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రమణప్రసాద్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పేర్నాటిని గెలిపించాలి**

**వడమాలపేట:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. మంగళవారం వడమాల పేట పంచాయతీలో పట్టభద్రులను ఓటు వేయాల ని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాయం సింగిల్ విండో అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రవి, సర్పంచ్ శ్రీవిద్య, సోషి యల్ మీడియా కన్వీనర్ చంద్రారెడ్డి, నాయకులు సదాశివయ్య, ఉమాపతి, సురేష్‌రాజు, మునిబాబు, కిరణ్, వేణు, నందయ్య, రమేష్‌రాజు, వెంకటరెడ్డి, రవిరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**జోరుగా ప్రచారం**

**నగరి :** ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటిని అఖండ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ నేతలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం నగరిలోని పద్మావతి నగర్, ప్రకాశం రోడ్డు, పెరుమాళ్ గుడి వీధిలో మంత్రి ఆర్కేరోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రారెడ్డి, వైస్‌చైర్మన్ బాలన్, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, కౌన్సిలర్ ఇంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్‌రెడ్డి, బిలాల్, కృష్ణమూర్తి, శశికుమార్, సలీం తదితరులు పాల్గొన్నారు.

**నింద్రలో ప్రచారం**

**నింద్ర:** ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించాలని మంగళవారం వైఎస్సార్ సీపీ నేతలు నింద్రలో ప్రచారం చేశారు. ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, వైఎస్సార్ సీపీ నాయకులు శ్యామ్‌లాల్, మేరీ, బాబురెడ్డి, వేంకటేశులు, వసంతమ్మ, వేణురాజు, సంపత్, వీరయ్య, శివలింగాచ్చారి, మురళి, కైలాసం, తదితరులు పాల్గొన్నారు.

**జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**

**వెదురుకుప్పం:** మండలంలోని వెదురుకుప్పం, పాతగుంట, బ్రాహ్మణపల్లె, నల్లవెంగనపల్లె, జక్కిదొన సచివాలయాలతోపాటు జెడ్పీ హైస్కూళ్లలో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, నాయకులు బండి హేమసుందర్‌రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, పద్మనాభరెడ్డి, నారాయణరెడ్డి, ధనంజయరెడ్డి, రామయ్య, విజయశేఖర్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనాథరెడ్డి పాల్గొన్నారు.



నగరిలో ప్రచారం చేస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి



నింద్రలో ప్రచారం చేస్తున్న నాయకులు



వెదురుకుప్పం: ప్రచారం చేస్తున్న నేతలు

# ఘనంగా హోలీ సంబరాలు



హోలీ సంబరాల్లో యువకులు

**నగరి :** పట్టణంలో హోలీ పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హోలీ సంబరాల్లో యువకులు, చిన్నారులు, పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణంలో మార్వాడీలు, రాజస్థానీయులు ఎక్కువగా నివశించే ప్రాంతాల్లో హోలీని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి చిన్నారులు, పెద్దలు రంగుల్లో మునిగితేలారు. యువకులు రంగులు అద్దుకుని తిరుగుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**కార్వేటినగరంలో..**

**కార్వేటినగరం:** మండల కేంద్రంలో మంగళవారం రాజస్తానీయులు హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుని రాజస్థాన్ ఆనవాయితీ మేరకు నృత్యాలు చేశారు. అనంతరం వారి ఇష్ట దైవానికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. కార్వేటినగరంలో యువతీ యువకులు కూడా హోలీ సందర్భంగా రంగులు చల్లుకుని, వేడుకలు చేసుకున్నారు.



హోలీ పండుగను జరుపుకుంటున్న రాజస్థానీయులు

### ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకుందాం




మాట్లాడుతున్న ఆర్డీఓ సుజన

**నగరి :** ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకుందామని ఆర్డీఓ సుజన అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో స్వీప్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ నాయకులకు ఓటింగ్‌పై అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలన్నారు. స్వీప్ సిబ్బంది ఓటింగ్ విధానాలపై రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. ఓటింగ్‌లో ప్రాధాన్యత క్రమాన్ని ఎలా గుర్తించాలి, ఎలా ఓటు వేస్తే స్వీకరిస్తారు, ఎలా వేస్తే ఇన్‌వాలిడ్ అవుతుందన్న అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాడాలి



పుత్తూరు రూరల్: మాతృమూర్తిని సన్మానిస్తున్న ప్రిన్సిపల్, అతిథులు



నగరి: మాట్లాడుతున్న సీడీపీఓ

**పుత్తూరు రూరల్ :** మహిళలు తమ హక్కుల కోసం పోరాడుతూ బాధ్యతలను నిర్వర్తించాలని తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.సరోజమ్మ అన్నారు. మంగళవారం పుత్తూరు డిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళాదినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్ల కడుపులో పడినప్పటి నుంచి ఆఖరి శ్వాస వరకు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొంటూ బతకాల్సి ఉందన్నారు. వారు హక్కుల కోసం పోరాడుతూ బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ పూజింపడతారో అక్కడ దేవతలు నివసిస్తారన్నారు. కళాశాలకు చెందిన ఉత్తమ మాతృమూర్తులు 14 మందికి శాలువలు కప్పి, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ మెహరున్నీసా, మహిళాసాధికార విభాగం కన్వీనర్ కందేరి శ్రీదేవి, కార్యక్రమ సమన్వయ కర్త టి.నరసింహులు, వైస్ ప్రిన్సిపల్ కోటీశ్వరయ్య, అధ్యాపకులు విష్ణుప్రకాష్, నాగేశ్వరరావు, దేవకి, కుమారి, నీరజ, వాసవి తదితరులు పాల్గొన్నారు.

**మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి**

**నగరి:** మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి అని సీడీపీఓ కృష్ణవేణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక సీడీపీఓ కార్యాలయంలో మహిళాసాధికారత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళాభివృద్ధి జరిగితే దేశాభివృద్ధి జరిగినట్లే అన్నారు. మహిళ ఏ పరిస్థితిలోనూ వెనకడుగు వేయకూడదన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీఓ సుజన మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లోనూ రాణించాలన్నారు. భ్రూణ హత్యలు విడనాడాలన్నారు. ఆడపిల్లలకు స్వేచ్ఛగా బతికే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రమేష్, ప్రవీణ, స్కూల్ అసిస్టెంట్ కృష్ణవేణి, ఏపీఎం మోహన్, సూపర్‌వైజర్లు శంకరమ్మ, శ్యామల, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి బేబీ రాణి, శ్రీహరి, సుకన్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

**మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి**

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం కళాశాలలో మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని వివిధ రంగాల్లో మహిళల సాధనను వివరిస్తూ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆయన పరిశీలించారు. విద్యార్థినులకు పోస్టర్ మేకింగ్, రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మహిళల ఆత్మ గౌరవాన్ని, సాధికారతను గుర్తించడం 20వ శతాబ్దంలో ప్రారంభమైందన్నారు. మహిళలు విద్య, నైపుణ్యాలను సంపాదించి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ భాస్కర రాజు మాట్లాడుతూ భారత దేశంలో రాజ్యాంగ పరంగా, చట్ట పరంగా మహిళలకు సమాన హక్కులు, అవకాశాలను కల్పించిందన్నారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా సృజనాత్మక, ఇన్ఫర్మేషన్ – కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మహిళలకు సాంకేతిక విద్య ఒక వరం అని, దాన్ని అందిపుచ్చుకుని వివక్ష, అణచివేతల నుంచి బయటపడి సాధికారత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డా.వేణుగోపాల్, అధ్యాపకులు పంకజ, చినపాపమ్మ, సుహాసిని, రమణారెడ్డి, రామాంజులు, భాస్కర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**

**నింద్ర:** ఆధునిక ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీఓ వేణు అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మందుస్తు మహిళ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంపీడీఓ బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపీఎం చంద్రకళ, సీసీలు నాగేశ్వరావు, ప్రభాకర్, గిరి, సంఘమిత్రలు పాల్గొన్నారు.



నగరి: ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు



బహుమతులు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ

# భక్తి శ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

**కార్వేటినగరం:** మండలంలోని సురేంద్రనగరంలో ఉన్న వరద వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మంగళవారం సామూహిక కుంకుమార్చన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ జయంతి, లక్ష్మీ కుంకుమార్చన నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఆలయంలో వరద వేంకటేశ్వరస్వామి మూల విరాట్‌కు అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారిని సుగంధ భరిత పుష్ప మాలికలు, విశేష ఆభరణాలతో అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ఉమ్మడి చిత్తూరు జిల్లా వారి సంయుక్త ఆధ్వర్యంలో కుంకుమార్చన చేశారు. ముందుగా విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి, మధ్యాహ్నం లక్ష్మీ సహస్రనామ చేశారు. అలాగే శాత్తుమొర, చతుర్వేద పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసకళ్యాణ్, పుత్తూరు, నగిరి బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జన్ ఔషధి సేవల్ని వినియోగించుకోండి



అవగాహన కల్పిస్తున్న రాజేంద్రప్రసాద్

**గంగాధరనెల్లూరు:** పేద ప్రజలు జన్‌ఔషధి సేవల్ని వినియోగించుకోవాలని ఆరోగ్యవిద్యాధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండలంలోని చవటూరు, పాచిగుంట గ్రామాల్లో మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్‌భారత్ హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల్లో ప్రజలకు విరివిగా జన్ ఔషధి సేవల్ని అందిస్తోందన్నారు. ఖరీదైన మందులు అతి తక్కువ ధరకే అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కేంద్రం ప్రభుత్వం అమలు చేసిందన్నారు. మార్కెట్లో లభించే మందుల ధరతో పోలిస్తే 50 నుంచి 90 శాతం తక్కువ ధరకు లభిస్తాయన్నారు. ఔషధ కేంద్రాల ప్రారంభానికి కేంద్ర ప్రభుత్వం రూ.లక్షల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.

# టీబీ పేషంట్లకు పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం అందుకున్న రోగులతో డాక్టర్ రవిరాజు

**నగరి:** మున్సిపాలిటీలోని పుదుపేట నార్త్, సత్రవాడ అర్బన్ హెల్త్ సెంటర్లలో మంగళవారం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు చేతుల మీదుగా టీబీ పేషంట్లకు పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందులతో పాటు మంచి ఆహారం అందిస్తే టీబీ పేషంట్లు కోలుకుంటున్నారన్న ఉద్దేశంతో ప్రధాన మంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఆ పథకంలోకి దాతల ప్రమేయాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ బాలకృష్ణనాయక్, ఆర్‌ఎంఓ గోపాల్ పాల్గొన్నారు.

### గృహనిర్మాణాలు పూర్తి చేయాలి



ఇళ్ల పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ విద్యావతి

**పాలసముద్రం:** మండలంలోని జగనన్న లేఅవుట్లలో జరుగుతున్న గృహనిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎంపీడీఓ ఎస్ విద్యావతి తెలిపారు. తొట్టికండ్రిగ పంచాయతీలోని జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జగనన్న గృహ నిర్మాణ పనులు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని చెప్పారు. లేఅవుట్లలో ప్రభుత్వం తాగునీరు, రోడ్లు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఉచితంగా ఇసుక, తక్కువ ధరకు సిమెంట్, సకాలంలో బిల్లు ఇస్తుందని చెప్పారు. త్వరగా గృహనిర్మాణ పనులు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ మధు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జయరాజ్, నాగరాజు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి



విద్యార్థినిని పరీక్షిస్తున్న సూపర్‌వైజర్ సుశీల

**పాలసముద్రం :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి మోహన్‌కృష్ణ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆరోగ్య సిబ్బంది, ఆశాలు కలసి మూడు బృందాలుగా విడిపోయి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కౌమార దశలో బాల, బాలికల్లో వచ్చే మార్పులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. పాలసముద్రం ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో సూపర్‌వైజర్ సుశీల విద్యార్థులకు ఐరన్ పోలిక్ మాత్రలు మింగించారు. శరీరక మార్పులతో వచ్చే సందేహాలను నివృత్తి చేసి తప్పులు చేయకుండా వారికి మార్గ నిర్దేశం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రాధ, ఆశా అమ్ములు, హెచ్‌ఎం పాల్గొన్నారు.

# నారాయణస్వామిని విమర్శించడం తగదు



మాట్లాడుతున్న ఎంపీపీ అనితారెడ్డి

**గంగాధరనెల్లూరు:** ప్రజాసేవే పరమావధిగా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవలందిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామిని విమర్శించడం తగదని ఎంపీపీ అనితారెడ్డి హితవు పలికారు. మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిట్టిబాబునాయుడు ఆరోపణలు అర్థరహితమని విమర్శించారు. జగనన్న పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక డిప్యూటీ సీఎం నారాయణస్వామిని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ మునిరాజులురెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిన్నమరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వేలు మొదలియార్, వెంకటేష్‌రెడ్డి పాల్గొన్నారు.

**అవినీతిని నిరూపించాలి**

టీడీపీ గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చిట్టిబాబు నాయుడు జీడీనెల్లూరు మండలంలో రూ.5 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారని, దీన్ని నిరూపించాలని ఎంపీపీ అనితారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిన్నమరెడ్డి సవాలు విసిరారు. విలేకరులతో మాట్లాడుతూ మండల గ్రాంటు మొత్తం రూ.59 లక్షలు మాత్రమేనన్నారు. రూ.71 లక్షలకు ప్రణాళికలు సిద్ధం చేసి పంపడం జరిగిందన్నారు. రూ.5 కోట్ల అవినీతి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. ఎంపీడీఓ, క్షేత్రస్థాయి సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని, లేనిపోని ఆరోపణలు చేయడం అర్థరహితం అవాస్తమన్నారు. వైఎస్సార్ సీపీ పాలనపై ఆరోపణలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ చేస్తున్న అభివృద్ధిని చూడాలని హితవు పలికారు.

**టీడీపీ హయాంలో అభివృద్ధి శూన్యం**

**వెదురుకుప్పం:** టీడీపీ హయాంలో అభివృద్ధి శూన్యమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి విమర్శించారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిపై టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిట్టిబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. 40 ఏళ్ల అనుభవం అంటూ గొప్పలు చెప్పుకోవడం కాదని, గ్రామాల్లో రోడ్లను ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, నాయకులు బట్టే సుబ్రమణ్యం, పద్మనాభరెడ్డి, నారాయణరెడ్డి, ధనంజయరెడ్డి, రామయ్య, విజయశేఖర్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనాథరెడ్డి పాల్గొన్నారు.

**చిట్టిబాబూ అభివృద్ధి పనులు చూడు**

**పాలసముద్రం :** మండలంలో చేస్తున్న అభివృద్ధి పనులను చిట్టిబాబు నాయుడు చూసి మాట్లాడాలని, డిప్యూటీ సీఎం నారాయణస్వామిని విమర్శించే అర్హత ఆయనకు లేదని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తులసి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్ అన్నారు. వారు మాట్లాడుతూ టీడీపీ హయాంలో నియోజకవర్గంలో ఎందుకు రోడ్డు పనులు చేయలేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో పాలసముద్రం మండలంలోనూ అభివృద్ధి పనులు చేస్తున్నారని చెప్పారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామిని విమర్శిస్తే ఊరుకోమని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గోవిందరాజు, నాయకులు సుందరాజు, చంద్రశేఖర్‌రాజు, ఆనందన్, అరుల్, ప్రకాష్, గోపాల్, కుట్టి తదితరుల పాల్గొన్నారు.

**డిప్యూటీ సీఎంను విమర్శించే అర్హత లేదు**

**పెనుమూరు(కార్వేటినగరం):** జీడీ నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామిని విమర్శించే అర్హత చిట్టిబాబునాయుడికి లేదని ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు దాము అన్నారు. పార్టీ శ్రేణులతో కలసి పెనుమూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు విజయకుమార్‌రెడ్డి, దూదిమోహన్, నీలా పండరినాథ్, యతీశ్వరనాయుడు, మోహన్ బాబు పాల్గొన్నారు.